నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
16 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# అన్నీ.. ఆ ఒక్కరికే..

3 లో

## ఓటు బ్యాంకుగా మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు



- పెత్తనం మాత్రం ఆ సామాజిక వర్గానిదే
- మా సామజిక వర్గానికి చెందిన అధికారులు కావాలంటున్న ఎమ్మెల్యేలు..?!
- న్యాయం జరగడం లేదు.. ప్రక్షాళన చేయాలంటున్న కుల సంఘాల నాయకులు

ఓటు బ్యాంకు గా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలతో పాటు ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారికి పోస్టింగ్ లలో న్యాయం జరగడం లేదనే వాదన మళ్లీ తెరపైకి వస్తోంది.. గతంలో తెదేపా హయాంలో ఎలాంటి పరిస్థితి అయితే ఉందో అదే పరిస్థితి ఇప్పుడు కనిపిస్తోందని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కుల సంఘాల నాయకులు ఆరోపణలు మొదలుపెట్టారు.. వాస్తవ పరిస్థితి కూడా అలాగే ఉందనేది వాస్తవం.. పల్నాడు, గుంటూరు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, తెదేపా సామాజిక వర్గానికి చెందిన నాయకులు పట్టుబట్టి అదే సామాజిక వర్గానికి చెందిన అధికారులను కీలక పోస్టుల్లో నియమించుకునేందుకు ఉన్నతాధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది..

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, వినుకొండ, నేటి దినపత్రిక సూర్య

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా మన్నవ జన్మదిన వేడుకలు

## నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని అన్ని డివిజన్ లలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మోహన కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా కేక్లు కట్ చేసి, పెద్ద ఎత్తున సేవ కార్యక్రమాలు నిర్వహించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా మోహన కృష్ణ గారి గురించి టీడీపీ నాయకులు మాట్లాడుతూ మోహన కృష్ణ గారు టీడీపీ పార్టీకి, ప్రజలకు అయన చేసిన సేవలు అభినందించదగ్గవని అన్నారు. టీడీపీ కష్ట కాలంలో వున్నపుడు పార్టీకి తన వంతుగా అండగా వున్న వ్యక్తి మోహన కృష్ణ గారు అన్నారు. మోహన కృష్ణ గారు పార్టీ కోసం ఎంత కృషి చేసారో మా అందరికి తెలుసు, అలాగే పార్టీ కోసం ఇంత కష్టపడిన మోహన కృష్ణ గారికి సమూచిత స్థానం కలిపిస్తే మేమంతా సంతోషిస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 36 వ డివిజన్లో సీనియర్ టీడీపీ నాయకులు నూలుపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే 39వ డివిజన్ లో డివిజన్ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

35వ డివిజన్ లో టీడీపీ యువ నాయకులు షేక్ ఫారుఖ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకు పంపించటం జరిగింది. టీడీపీ మైనారిటీ నాయకులు మస్తాన్ వలి ఆధ్వర్యంలో 21వ డివిజన్ లోని మదర్సా లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 22 వ డివిజన్ సీనియర్ నాయకుడు నైజాం బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా మన్నవ మోహన కృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో కేక్ కట్ చేసి, తెదేపా నాయకులు, కార్యకర్తలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## వైశ్య విద్యా నిధి తరపున, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

... 2లో..

## భారతదేశాన్ని విశ్వగురు పీఠస్థానము పై నిలుపవలసింది ఉపాధ్యాయులే..

.. 3లో..

పంచమ వర్ధంతి



జననం : 2-5-1947
మరణం : 16-9-2019

ఎవరికి తల వంచని అచంచల ఆత్మవిశ్వాసం మీ సొంతం...
నమ్ముకున్న వారి కోసం మీరు చేసిన పోరాటం...
అమ్మా అని ఆప్యాయంగా పిలిచే పిలుపు...
అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలు కోసం మీ తపన
కుటుంబం పట్ల మీ ప్రేమ
అన్నిటికీ మించి ఎంతో మందికి నేనున్నాను అని మీరిచ్చిన భరోసా...
భౌతికంగా మాకు దూరమైనా, మీరు మాతోనే వున్నారనే ధైర్యం,
మీరు మా మధ్యలోకి వస్తారని ఆశతో.... మీ...

కోడెల శశికళ
డా॥ కోడెల శివరామ్ - పద్మప్రియ
చి॥ గౌతమ్, చి॥ జైఆదిత్య
డా॥ పూనాటి విజయలక్ష్మి - డా॥ మనోహరరావు
డా॥ హరిశంకర్ - డా॥ శ్రీచక్రప్రణవ్

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు కొత్తపేటలోని శ్రీమతి కాసు శాయమ్మ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 2000 –21 లో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ని సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు సుబ్బారావు, బాలరాజు, వెంకయ్య, సుహాసిని, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 67 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## ఫాదర్స్ ఆధ్వర్యంలో రశ్వంత్ పుట్టినరోజు వేడుక



**తెనాలి మేజర్ న్యూస్:** తెనాలి చెంచుపేట నందు పుణ్యక్షేత్రమైన నిత్య సహాయ మాత మందిరం తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలంతా ప్రార్థనలో పాల్గొంటూ ఉంటారు. ఈ విచారణ పరిధిలోని కఠివరానికి చెందిన రశ్వంత్ పుట్టినరోజుని ఫాదర్ స్లీవ, ఫాదర్ విజయ్, తల్లిదండ్రులు, యూత్ పాల్గొని రశ్వంత్ పుట్టినరోజుని కేకులు కట్ చేస్తూ ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఫాదర్ స్లీవ మాట్లాడుతూ ప్రభువు ఇచ్చిన జీవితాన్ని ,బాల్యం నుండి దేవుని మార్గంలో నడిస్తే ఉన్నత భావాలు కలుగుతాయని, నిత్య సహాయ మాత మందిరం ఎంతో మహిమ గలదని, ఆ తల్లి దీవెనలు రశ్వంత్ కు నిండుగా ఉండాలని ప్రార్థన చేశారు. అనంతరం ఫాదర్ విజయ్ మాట్లాడుతూ చిన్న వయసు నుండి దేవుని పట్ల, పెద్దలపట్ల, తల్లిదండ్రులను గౌరవిస్తూ, ఉన్నతమైన విద్యను అధిరోహించి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆ నిత్య సహాయ మాత,దేవుని ఆశీర్వాదాలు నిండుగా ఈ కుటుంబానికి ఉంటాయని వారు తెలిపారు.

## నందిగం సురేష్ ను విచారిస్తున్న పోలీసులు



**మంగళగిరి మేజర్ న్యూస్:** వైసీపీ మాజి ఎంపీ నందిగం సురేష్ ను విచారణ నిమిత్తం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఆదివారం మధ్యాహ్నం తీసుకువచ్చారు. గుంటూరు జైలు నుండి కోర్టు ఆదేశాల మేరకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నందిగాం సురేష్ ను మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషనుకు తరలించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విచారణ కొనసాగింది. తెదేపా రాష్ట్ర కార్యాలయం పై దాడి కి సంబందించిన కేసులో ఈనెల 5 వ తేదిన అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. మంగళగిరి రూరల్ పోలీసులు నందిగం సురేష్ ను విచారణ నిమిత్తం పిటిషన్ వేశారు. మంగళగిరి కోర్టు వారు రెండు రోజుల పాటు సెప్టెంబర్ 15 నుండి 17 వరకు పోలీస్ కస్టడికి అనుమతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుండి విచారణ నుండి విచారణ కొనసాగుతుంది. ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల వరకు సుమారు 48 గంటల పాటు మంగళగిరి రూరల్ పోలీసుల కస్టడీలో ఉంచి, నందిగం సురేష్ ను టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి కేసుపై విచారణ జరుగనుంది. విచారణలో అర్బన్ ఏ ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీ కృష్ణ, మంగళగిరి రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## అగ్ని ప్రమాద, బాధితులకు సహాయం అందించిన, ఛైర్ పర్సన్



**తెనాలిరూరల్ న్యూస్ :** అగ్ని ప్రమాదంలో, పురిల్లు దగ్ధమైన సంఘటన,కొల్లిపర మండలం దావులూరు నాగరాజు పాలెం లో జరిగింది. గ్రామానికి చెందిన,మోర్ల రామకృష్ణ ఇల్లు అగ్ని ప్రమాదాన్ని గురై సర్వసం కోల్పోయారు. ఈ మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెనీ క్రిస్టిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ దంపతులు నిత్యవసరాలు అందించారు. బాధితులకు ప్రభుత్వం తరుపున, రావలసిన ప్రయోజనాలు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.తమను ఆదుకున్నందుకు రామకృష్ణ కుటుంబ సభ్యులు కత్తెర దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా ఆరుద్ర అంకవరప్రసాద్ 10వ వర్దంతి కార్యక్రమం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి టిడిపి నాయకులు ఆరుద్ర అంకవరప్రసాద్ 10వ వర్దంతి కార్యక్రమం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయం(ఎమ్ఎస్ఎస్ భవన్)లో ఆదివారం ఉదయం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గుంటూరు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, కారంపూడి అంకమ్మరావు, దానబోయిన సుందరరావు యాదవ్, కేశంనేని శ్రీ అనిత, తొట పార్ధసారధి తదితరులు అంకవరప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లుర్పించారు. ఈ సందర్బంగా ఆరుద్ర పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.

**విజయవాడ వరద బాధితులకు నిత్యావసరాలు, బియ్యం, కూరగాయలు తరలింపు**

ఆరుద్ర అంకవరప్రసాద్ 10వ వర్దంతి సందర్భంగా వారి కుటుంబీకులు రూ. 4 లక్షల విలువైన 11 రకాల సరుకులను ఒక్కోక్క ప్యాకెట్‌లో 10 కేజీల బియ్యం, 5 రకాల నిత్యావసరాలు, 5 రకాల కూరగాయలను వరద బాధితులకు అందించేందుకు తరలింపుకు సిద్దం చేశారు. నిత్యావసర సరుకుల వాహనంను పోతినేని శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. విజయవాడ నగరంలో 300 నిత్యావసరాల ప్యాకెట్లను మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా




పంపణీ చేస్తామని ఆరుద్ర కుటుంబీకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, వేమూరి మైనర్ బాబు, గోసాల రాఘవ, అబ్దుల్ మజీద్, మున్నంగి శివశేషగిరిరావు, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, వాకా మంగారావు, బైరుబోయిన శ్రీనివాసరావు, , తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పరిషత్ నూతన కార్యాలయం ప్రారంభం



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి, కొత్తపేట, సరోజినీ నాయుడు వీధిలో, బ్రాహ్మణ పరిషత్ నూతన కార్యాలయం, ప్రముఖ వేదపండితులు, బ్రహ్మశ్రీ మేళ్లచెరువు చంద్రశేఖర శాస్త్రి చే ప్రారంభించబడింది. అనంతరం నూతన కార్యవర్గం సమావేశమై పేద బ్రాహ్మణ విద్యార్థులకు, ఉపకారవేతనాలు,కార్తీక వన సమారాధన గురించి, అధ్యక్షులు కోటా పార్థసారధి మరియు కార్యదర్శి చింతపల్లి సాయి కిరణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడి, పలు అంశాలు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.ఇందులో భాగంగా పేద బ్రాహ్మణ విద్యార్థులు స్కాలర్షిప్ గురించి బ్రాహ్మణ పరిషత్ సెల్ నెంబర్,9490709864 కి, మీ ఇంటి పేరు తో సహా పూర్తి పేరు, తెల్ల రేషన్ కార్డు, మీ ఆధార్ కార్డు, మీరు ప్రస్తుతం ఉన్న అడ్రస్సు, మీ సెల్ నెంబరు, వాట్సాప్ ద్వారా పంపించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కార్యదర్శి ప్రకటన చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి, కామరాజుగడ్డ రామచంద్రమూర్తి (రాంబాబు), ఉపాధ్యక్షులు కాజా శ్రీనివాసరావు, పులిపాక లక్షణ కుమార్, ధనుంజయ, సహాయకార్యదర్శి, మన్నవ మురళీమోహన్, నేతి ఆంజనేయ శాస్త్రి,గడియారం శివకుమార్, సభ్యులు కొండపి శ్రీనివాసరావు, జె ప్రవీణ్, కొణిదేన సరళ, సిహెచ్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ సమావేశపు గోడపత్రిక ఆవిష్కరణ



**తెనాలి మేజర్ న్యూస్:** మాదిగల ఆత్మీయ సమావేశం, స్థానిక మార్కెట్ యార్డులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాట్లాడుతూ, మాదిగల ఆత్మగౌరవ సమావేశం ఈనెల 21వ తేదీన స్థానిక మార్కెట్ యార్డ్ నందు నిర్వహించనున్నామని, ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నారని, కావున ఎమ్మార్పీఎస్ ఆహ్వాన కమిటీ మరియు అనుబంధ సంఘాలు సమిష్టిగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, ఇన్చార్జి కూచిపూడి సత్యం మాదిగ, వేమూరి సుధీర్ మాదిగ, బోసుబాబు మాదిగ, జేపీ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆలపాటి కరుణ మాదిగ,రాష్ట్ర నాయకులు తబిత మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు జ్యోతి మాదిగ,లక్ష్మయ్య, మేకల సురేష్, ఎడ్లపల్లి అనిల్ కుమార్, సుద్ధపల్లి మురళి, కైతేపల్లి సాలెం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య విద్యా నిధి తరపున, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ



**తెనాలి టౌన్ న్యూస్:** శ్రీ కన్యకా పరమేశ్వరి వైశ్య విద్యా నిధి కమిటీ వారి ఆధ్వర్యంలో, ప్రతిభ కలిగిన ఆర్యవైశ్య విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000/–రూపాయలు చొప్పున 50 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విచ్చేయగా, కమిటీ అధ్యక్షుడు పెండ్యాల వెంకట్రావు,సభాధ్యక్షత వహించారు. తొలుత కమిటీ లీగల్ అడ్వైజర్ మద్ది మల్లికార్జునరావు స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమ అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘ కార్యాలయాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిగా గోనుగుంట్ల శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. అలాగే,ఇటీవల వరద ప్రభావిత ప్రాంతాలకు, పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున, ముఖ్యమంత్రి సహాయ నిధికి,లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

**ఫిరంగిపురం మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఫిరంగిపురం లో ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఫిరంగిపురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వేములూరుపాడు గ్రామానికి చెందిన నాగరాజు శనివారం రాత్రి తాజ్ హెూటల్ వద్దకు బిర్యానీ కోసం వచ్చి రోడ్డుపై నడుస్తుండగా విజయవాడ నుండి కడప వెళుతున్న బస్సు వేగంగా వచ్చి నాగరాజును ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి.దర్యాప్తు చేపట్టారు.

## వరద ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు పంపిణి చేసిన మానవత' సంస్థ

**తెనాలి మేజర్ న్యూస్ :** వరదలకు నష్టపోయిన లంక గ్రామలైన, పెదలంక, ఆముదలాలంక, గుంటూరు గూడెం, పెసర లంక తదితర గ్రామాలకు చెందిన, పేద 350 కుటుంబాలకు, రూ 700 విలువగల్గిన : నూనె, కంది పప్పు, ఇడ్లీ రవ్వ, బెల్లం, ఉప్పు, ఎండు మిర్చి, ఉల్లిపాయలు, వేరుశెనగ గుళ్ళు, బంగాళాదుంపలు, స్టీల్ గిన్నె మొదలగు వస్తువులను, మానవత' స్వచ్ఛంద సంస్థ సభ్యులు, జ్యూట్ బ్యాగ్ లో ఉంచి పంచటం జరిగింది. అలానే సుగ్గల లంక, చిలుమూరు లంక, చింతల లంకలకు చెందిన 450 కుటుంబాలకు దుప్పటి, టవల్ పంపిణి చేయటం జరిగింది. దుప్పట్లను ప్రొద్దుటూరు మానవత శాఖ వారు ఇవ్వగ, టవల్స్ తెనాలి మానవత శాఖ వారు ఇచ్చారు. రీజినల్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం, ప్రోత్సాహంతో జరిగిన ఈ కార్యక్రమం తెనాలి చైర్మన్ కొలసాని రాంచంద్, ప్రెసిడెంట్ కటకం ప్రసాద్ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా రాంచంద్ మాట్లాడుతూ, విరాళాలు ఇచ్చిన మానవత సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు. అలానే ప్రొద్దుటూరు మానవత చైర్మన్ శ్రీమతి కళావతి కి, సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ప్రసాద్ మాట్లాడుతూ కలసి పని చేసిన మానవత బృందానికి అభినందనలు తెలిపారు. వస్తువులు పంచే కార్యక్రమాన్ని పరిమి వాసు, పి.వెంకట్ సక్రమంగా పూర్తి చేసారు. జె.నరసింహారావు మాట్లాడుతూ మానవత చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని చెప్పారు. ప్రొద్దుటూరు మానవత సభ్యులు, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ టీవీ ల్లో వార్తలు చూసి, చలించి పోయాము.అని తెలియచేసారు. కార్యక్రమం లో, జి.ప్రభాకర్, డి.సోమయ్య శాస్త్రి, శ్రీమతివై.రోహిణి, శ్రీమతి కె.ధనలక్ష్మి, పి.మల్లిఖార్జున రావు, ఆర్.బుజంగరావు,మల్లాది అర్జున, డి.దుర్గాప్రసాద్, కె.నాగేశ్వరావు, డాక్టర్ ఆంజనేయులు, %ఓ% అక్కల శ్రీరామ్, తదితరులు ఈ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు,



# అన్ని ఆ ఒక్కరికే ...

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, వినుకొండ, నేటి దినపత్రిక సూర్య:** చాలా చోట్ల ఒకే సామాజిక వర్గాలకు చెందిన అధికారులు వచ్చి కుర్చీలో కర్చీఫ్ వేసి కూర్చుంటున్నారు.. ఈ పద్ధతి కూటమి ప్రభుత్వానికి కానీ, ఆ సామాజిక వర్గం నేతలకు కానీ మంచిది కాదని.. కొంతమంది గతంలో ఇలానే వ్యవహరించి పార్టీ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిని కొంతమంది బిసి ఎస్సి, ఎస్టి, మైనార్టీ, కాపు నేతలు గుర్తు చేస్తున్నారు.. ఈ విషయంలో ముఖ్యమంత్రి తో పాటు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉంది.. ఇప్పటికే పలుచోట్ల దీనిపై చర్చ జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం..

**ఉమ్మడి గుంటూరు జిల్లాలో**

"అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని"ల తయారైంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల పరిస్థితి. నాటి నుండి నేటి వరకు అన్ని తమ సామాజిక వర్గంకు చెందిన వ్యక్తులకే అంటూ స్థానిక ఎమ్మెల్యేలు అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందనేది పలువురి వాదన. సహజ బదిలీలలో భాగంగా ప్రతి ఒక్కరూ ఉన్నచోట నుండి మరో ప్రాంతానికి బదిలీ కావాల్సిందే అన్న ప్రతిపాదనను ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే ఆ బదిలీలలో ఎక్కడికి అక్కడ స్థానిక ఎమ్మెల్యేల ప్రాబల్యంతో ఉండాల్సి వస్తే.. తన సామాజిక వర్గానికి చెందిన వారికె అభయం అందుతుండడంతో, అర్హత, అనుభవం ఉన్న వ్యక్తులకు మాత్రం నిరాశ కలుగుతుంది. భారత రాజ్యాంగం రిజర్వేషన్ల ప్రకారం నామినేటెడ్ పదవులను, బదిలీలను చేయాల్సి ఉండగా, వాటిని తుంగలో తొక్కి, తమ సామాజిక వర్గానికి చెందిన వారైతే పదవులకు సైతం కింది స్థాయి అధికారులకు అనుమతి పత్రాలను, ఎమ్మెల్యేలు అందజేయడం బాధను కలిగిస్తుంది. నా ఎస్టి, నా ఎస్సి, నా బిసి, నా మైనారిటీ అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సైతం 90 శాతానికి పైగా తమ సామాజిక వర్గానికి చెందిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం మొదలుకొని, నేడు బదిలీల ప్రక్రియ మొదలైన నాటి నుండి తమ సామాజిక వర్గం వారు అయితే ఎటువంటి వారైనా, ఎంతటి లంచగొండి అయినా, ఎన్ని వివాదాలు ఉన్న పరవాలేదు. తమ సామాజిక వర్గానికి ఆ స్థానం కేటాయించాలనే యోచనలో ప్రస్తుత ప్రభుత్వ పాలకులు ఉన్నారు. నాటి ప్రభుత్వం మార్కెట్ యార్డు విషయంలో సుమారు 90 శాతం పైగా కేవలం రెడ్ల కమ్యూనిటీకి మాత్రమే పదవులు కేటాయించి పని పూర్తి చేయగా, ప్రస్తుత ప్రభుత్వ పాలకులు, ఎమ్మెల్యేలు బదిలీల ప్రక్రియలో దానిని పుష్కలంగా వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు మొదలుకొని, గ్రామస్థాయి అధికారుల వరకు, ప్రతి ఒక్కటి తమ కమ్మ సామాజిక వర్గం అంటూ క్రింది స్థాయి నాయకులకు కొందరు బహిర్గతంగానే చెప్తుండగా, మరికొందరు పరోక్షంగా ఎమ్మెల్యేలు సహకరిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీలు ఉన్న ప్రాంతాలలో సైతం అగ్రవర్ణ సామాజిక వర్గమే పెత్తనం చేస్తుండడంతో, అక్కడ సైతం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి అగ్ర తాంబూలం దక్కుతుంది. ప్రస్తుతం అధినాయకుడు ఉన్న సామాజిక వర్గమే ఆంధ్రప్రదేశ్లో చిన్న టెండర్లను మొదలుకొని, ప్రతి ఒక్క ఉద్యోగంలోనూ పెత్తనం చేస్తూ ఉండటం, ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే కీలకంగా వ్యవహరిస్తున్నడంతో, అణగారిన సామాజిక వర్గాలకు మాత్రం మొండి చేయి దక్కుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎమ్మెల్యేలు అత్యధిక శాతం మంది కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే కావడం, ఎంపీలు ఇద్దరు కూడా అదే సామాజిక వర్గం కావడంతో, ఇక్కడ ఏది జరగాలన్న ఆ సామాజిక వర్గ నాయకులు అయితే సరిపోతుందని నాయకులు హుకుం విడుదల చేయడంతో, అధికారులు సైతం దానికి తలవంచి తీరాల్సిన పరిస్థితి వచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీలను రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నాయని, సామాజిక న్యాయం అనేది ఎక్కడ లేదని పలువురు ఉద్యోగస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా నా ఎస్సీ నా ఎస్టి నా బిసి నా ముస్లిం మైనారిటీ అన్న ప్రభుత్వం, వారికి ఏ విధంగాను న్యాయం చేయకపోవడంతో దూరం పెట్టిన ప్రజలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా దానినే కొనసాగిస్తే , అదే పరిస్థితి పునరావృతం అవుతుందనే భావన, భయం, కొందరు నాయకులలో ఇప్పటికీ లేకపోలేదు. ముందస్తు చర్యగా ఉద్యోగస్తుల బదిలీలలో ప్రక్షాళనతో ప్రతి ఒక్కరిని అర్హత, అనుభవం ప్రకారం, బదిలీలు చేయించినట్లయితే ఆ దోషం కూడా లేకుండా పోతుందని పలువురు పరిశీలకులు అంచనాలు వేస్తున్నారు.

**కుల సంఘాల నాయకుల వాదన..**

ఎన్నికలకు ముందు అన్నితామై నడిపించిన ఎస్సీ ఎస్టీ బిసి ముస్లిం మైనార్టీల నాయకులు మాత్రం, తమ సంఘాల ఉద్యోగస్తులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని బాధను వ్యక్తం చేస్తున్నారు. అర్హత, అనుభవం ఉన్న అధికారులను సైతం పక్కనపెట్టి, ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రం ముందస్తుగా అనుమతి పత్రాలు (లెటర్) లు ఇచ్చి పంపడం బాధను కలిగిస్తుందని అంటున్నారు. ఎన్నికలకు ముందు ఎవరి సామాజిక వర్గానికి వారు సహకరించుకున్నప్పటికీ, పూర్తిస్థాయిలో ప్రభుత్వాలను నిలబెట్టే ప్రక్రియ మాత్రం ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఓటర్లు మాత్రమే తీసుకున్నారనేది జనం ఎరిగిన సత్యం. అయితే గెలిచిన అనంతరం మాత్రం కేవలం రెండు అగ్రకుల వర్గాలకు చెందిన వారు మాత్రమే పెత్తనం సాగిస్తూ వస్తున్నారని, దానిని ప్రత్యక్షంగా పరోక్షంగా అన్ని కులాల వారు సహకరిస్తున్నప్పటికీ, కనీసం ఉద్యోగుల విషయంలోనైనా న్యాయబద్ధంగా, అర్హత అనుభవం కలిగిన వారికి మాత్రమే అవకాశం కల్పించాలని కుల సంఘాల నాయకులు కోరుతూ ప్రక్షాళన తప్పనిసరిగా చేయాలని కోరుతున్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్డే వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు యూనివర్సిటీ విధివిధానాలు, కల్చర్ గురించి పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. తమ యూనివర్సిటీలో విద్యార్థులు స్వేచ్ఛగా విద్య నభ్యసించ వచ్చునన్నారు. ఇక్కడ అధ్యాపకులు దగ్గర నుంచి వైస్ చాన్స్లర్ వరకు అందరూ అందుబాటులో ఉంటారని, మీకేమైనా ఇబ్బందులు తలెత్తితే మమ్మల్ని నేరుగా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునే దిశగా సాగాలని, వైఫల్యాలను సైతం విజయానికి సోపానంగా మార్చుకోవాలని సూచించారు. సాహసాలు చేయడానికి ఎప్పుడూ వెనుకాడకూడదు. అప్పుడే గొప్ప విజయాలు సిద్ధిస్తాయన్నారు. విజయం అంటే కేవలం వ్యక్తిగతమే కాదు. సమాజంలోని పక్కవారిని ఉద్ధరించడమే నిజమైన విజయమన్నారు. జిజ్ఞాస, సమర్ధ సమయ పాలన, బుద్ధి స్థిరత్వం, వేగంగా సంగ్రహించుకోగలగడం... ఇలా ఎన్నో అంశాలు మీ విజయాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. విద్యార్థులు వారి ఆలోచనలు, జ్ఞానాన్ని సహచర విద్యార్థులతో పంచుకుంటే అంతకుమించిన గొప్ప అధ్యయనం మరోటి ఉండదని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని అందుకునేందుకు పరుగిడాలని పిలుపునిచ్చారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆటపాటలు, సంగీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. ఫ్రెషర్స్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని విశ్వగురుపీఠస్థానము పై నిలుపవలసింది ఉపాధ్యాయులే

## తాళ్ల వెంకటేష్ యాదవ్

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** భారతదేశాన్ని , విశ్వ గురుపీఠ స్థానము పై నిలుపవలసినది ఉపాధ్యాయులే నని వారికి మాత్రమే ఆ స్థాయి ,అర్హతలు ఉన్నాయని ప్రముఖ పారిశ్రామికవేత్త ,తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. డెమొక్రటిక్ పీ ఆర్టి యు గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలల విజయభేరి విద్యా సదస్సు నిర్వహించబడినది. ఈ సదస్సుకు. ముఖ్య అతిథిగా వచ్చిన వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని అవసరమైన ప్రతి సందర్భంలోనూ నారా లోకేష్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి ఉపాధ్యాయ వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ డెమొక్రటిక్ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానో పాధ్యాయులను , ఉపాధ్యాయులను వివిధ క్రీడలలో రాష్ట్ర , జాతీయ స్దాయిలో రాణించే విధంగా విద్యార్దులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులను గుర్తించి వారిని ప్రోత్సాహిస్తూ తద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఇటువంటి విద్యాసదస్సులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు.సోషల్ ఆక్టివిస్ట్ తాడిబోయిన సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేయి పాఠశాలలో CBSE విధానాన్ని తొలగించి ఆ విద్యార్దులు SSC పరీక్షలు వ్రాసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న




నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బి. కరీముల్లా చౌదరి మాట్లాడుతూ విశిష్ట సేవలు అందించిన వ్యాయామ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించిన డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు నాయకత్వానికి అభినందనలు తెలియపరిచారు. కార్యక్రమంలో సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జువ్వా జ్ఞానేశ్వరరావు బందనాదం కుమార రాజు , మహిళా నాయకురాలు పద్మకోటి , జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మల , ఉర్దూ డీయి శ్రీ ఖాసిం , వివిధ మండలాల విద్యాశాఖాధికారులు ఖద్దూస్ , రమణయ్య , రవికాంత్ , జ్యోతికిరణ్నా,గేంద్రమ్మ , బాల సుందర్రావు , పినాకపాణి , ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి , శ్రీనివాసరావు , వ్యాయామోపాధ్యాయులు , ఉపాధ్యాయులు అనేకమంది పాల్గొనడం జరిగింది

## శానిటరి ఇన్స్పెక్టర్ రామచంద్రరావు బదిలీ



**తెనాలి టౌన్ న్యూస్ :** తెనాలి పురపాలక సంఘం లో శానిటరి ఇన్స్పెక్టర్ గా గత 5 సం. ల నుండి పనిచేస్తున్న ఆకురాతి రామచంద్రరావు రేపల్లె పురపాలక సంఘానికి బదిలీ అయ్యారు. ఈయన రాష్ట్ర శానిటరి ఇన్స్పెక్టర్ల అసోసియేషన్ కు వైస్ ప్రెసిడెంట్ గా పనిచేస్తూ, ఆంధ్రా ప్యారిస్ మునిసిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఉంటూ, మునిసిపల్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వచ్చారు. అదేవిధంగా తెనాలి మునిసిపల్ ఉద్యోగులకు చేదోడు వాదోడు గా ఉంటూ, ఉద్యోగుల కొరకు హెల్త్ క్యాంపులు, విహార యాత్రలు, కార్తీక సమారాధనలు వంటి కార్యక్రమాలు జరిపి ఉద్యోగుల మన్ననలు పొందారు. పురపాలక సంఘం తరుపున జరిగే ప్రతి ప్రభుత్వ కార్యక్రమములో ఉత్సహంగా పాల్గొంటూ, ప్రభుత్వ సందేశాలను ప్రజలకు వివరిస్తూ, చైతన్యపరిచేవారు. రామచంద్రరావు త్వరలో మునిసిపల్ కమీషనర్ గా పదోన్నతి పొందే అవకాశం ఉన్నది.పలువురు, పురపాలక సంఘ ఉద్యోగులు, రామచంద్రరావు కి వీడ్కోలు పలికారు




# వైభవంగా అమరావతి నాట్యోత్సవాలు ప్రారంభం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీ కే.ఆర్.కే.ఎం. మెమోరియల్ అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నాట్య ఉత్సవాలు వైభవంగా ప్రారంభమైనవి. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షుడు నాట్యాచారి డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఆధితులుగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి, ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, వివిఐటి విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్, ఆడిటర్ డాక్టర్ రామరాజు శ్రీనివాస్ సంస్థ కార్యదర్శి నాట్యాచారిణి కోకా విజయలక్ష్మి తదితరులుపాల్గొని అమరావతి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు. కళాకారులను ఘనంగా సత్కరించారు. అనంతరం నాట్యాచారిణి కోకా విజయలక్ష్మి శిష్య బృందం పలుకీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని, ప్రముఖ నాట్య చారి సత్యనారాయణరాజు రామ కథ లోని ప్రధాన ఘట్టాలను భరతనాట్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## నిత్యావసర వస్తువులు పంపిణీ



**తెనాలి రూరల్ న్యూస్ :** వరద ముంపుకు గురైన కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం గ్రామంలో ఈరోజు (15-09-2024) హార్వెస్ట్ ఇండియా ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెని క్రిస్టినా సురేష్ దంపతులు, చ ఏర్పాటు చేసినవరద బాధితులకు, నిత్యావసర సరుకులు పంపిణీ, కార్యక్రమంలో పాల్గొని చగ్రామస్థులకు నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసిన మాజీ మంత్రివర్యులు తెనాలి నియోజకవర్గం ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఈ కార్యక్రమం లో తెలుగుదేశం, నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థినికి రూ.10 వేలు ఆర్థిక సాయం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ సమాజ సేవకుడు గంజి వీరాస్వామి తన తండ్రి గంజి రాములు 10వ వర్ధంతిని పురస్కరించుకొని గంజి అంజయ్య, వీరాస్వామి, శ్రీనివాసరావులు కలిసి 15 మంది పేద మహిళలకు చీరలు అందజేశారు. దీంతో పాటు ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న పాలవాయి కృష్ణవేణి అనే పేద విద్యార్థినికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న నూర్ బాషా సైదులు అనే వ్యక్తికి రూ.5 వేలు అర్థిక సాయం అందించారు. వీటిని ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పాములయ్య మాట్లాడుతూ.. గంజి రాములు,వారి కుటుంబ సభ్యులు గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో పణిదెం చేనేత సహకారం సంఘం అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు, స్థానిక పెద్దలు కాకుమాను కుమార్, వంగర సదాశివరావు, బిట్రా పానకాలు, గోలి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాల వేగుచుక్క సీతారాం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** భారతదేశ ఉద్యమాలకు వేగుచుక్క సీతారాం ఎచూరి అని క్రోసూరు మార్కెట్ మాజీ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు,జిల్లా రైతు సంఘం సహయ కార్యదర్శి దర్శి శేషారావు అన్నారు. ఆదివారం పెదకూరపాడు లోని కచేరి సెంటర్లో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాంకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా సిద్ధాంతాన్ని నమ్ముకుని సిపిఎం పార్టీలో ఉండటం భవిష్యత్తు తరాల రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. పార్లమెంట్లో గాని బయట గాని నిబద్ధతగల పోరాట యోధుడన్నారు. దేశ రాజకీయాలలో ఆయన మరణం తీరని లోటు అన్నారు. ఆయన బాటలో పయనించి ఆయన ఆశయాలు కనుగుణంగా పనిచేయటమే నిజమైన నివాళులు అన్నారు. నియోజకవర్గ బీసీ నాయకులు కాలువ అప్పారావు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు గుప్త వెంకటేశ్వర్లు, మలినేని నరసింహారావు, వేదుల రామనాథం, బిజెపి నాయకులు కొనగండ్ల సాంబశివరావు, రైతు నాయకులు మలినేని మస్తాన్ రావు పాల్గొని నివాళులర్పించారు.

## పెదకూరపాడులో ఘనంగా గణనాధుని శోభాయాత్ర



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు మిట్ట యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి శోభాయాత్ర లో భాగంగా ఆదివారం భారీ స్థాయిలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ ప్రారంభించారు. భక్తులకు మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఏటుకూరి బ్రహ్మయ్య, పమిడాల వెంకట్రావు తెలుగు యువత నాయకులు అంద్ర ప్రసాదు, గుండపనేని భాష, గళ్ళ శివ, ఏటుకూరి అరవింద్, పరుచూరి వెంకటకృష్ణ తో కలసి వడ్డించారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని విజయవంతం చేయాలి



**రెంటచింతల మేజర్ న్యూస్ :** బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆ పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు,రెంటచింతల మండల ఇంచార్జి కూనిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన రెంటచింతలలో మండల అధ్యక్షులు ఎస్. పుల్లారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగుతోందని, ప్రతి మండలానికి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పార్టీ నిర్దేశించిందని, ఆ లక్ష్యాన్ని విజయవంతం చేసేలా మండల అధ్యక్షులు సభ్యత్వ నమోదును చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశానుసారం జిల్లా నేతల నుంచి కింది స్థాయి కార్యకర్తల దాకా అందరూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో నిమగ్నమై సభ్యత్వ నమోదులో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. దేశం కోసం పాటుపడే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరిస్తూ ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు.జాతీయస్థాయిలో ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తుండడం,మోదీ నాయకత్వ పటిమను కోరుకుంటున్న ప్రజల మనోగతాన్ని గౌరవిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. సభ్యత్వ నమోదుపై నిర్లక్ష్యం చూపరాదని, లక్ష్యాన్ని చేరేలా అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ నాసరయ్య, జిల్లా కార్యదర్శులు పోలిశెట్టి శ్రీనివాసరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ పోకూరి కాశీపతి, మండల ప్రధాన కార్యదర్శి ఉల్లిందల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ నిధుల కేటాయింపు కోసం ఎమ్మెల్యే జూలకంటికి మెమొరాండం అందజేసిన కుక్కముడు ప్రసాద్



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం త్వరలో ప్రవేశపెడుతున్న 2024- 25 వార్షిక బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ క్రింద వివిధ పథకాల కోసం నిధులు కేటాయింపు పై ప్రతిపాదనలకు సంబంధించిన మెమొరాండంను వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డికి దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ విదేశీ విద్యా విధాన పథకం ద్వారా ఎస్సీ ,ఎస్టీ పిల్లలను ఎక్కువ మందిని విదేశీ చదువులకు పంపించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని,పిహెచ్డి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు, విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ రిచెర్చ్ స్కాలర్స్ కి ఉపకార వేతనం పథకాన్ని ప్రవేశపెట్టి కనీసం నెలకి 30 వేల రూపాయలు అంబేద్కర్ రీచార్జ్ ఫెలోషిప్ పేరుతో ఇవ్వాలని అందుకోసం ఈ బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడాలని, ఆంధ్రప్రదేశ్ సాంఘిక, సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకు 12000 సీట్లు అందుబాటులో ఉండగా సుమారు 39వేల దరఖాస్తులు ప్రతి సంవత్సరం వస్తున్నాయని అంటే 27 వేల మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం ప్రతి సంవత్సరం కోల్పోతున్నారని వీరిలో కొంతమంది బాలికలు డ్రాపవుట్స్ గా మిగిలిపోయారని ప్రభుత్వం ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని 20 కొత్త గురుకుల పాఠశాలలను నిర్మించి అందుకు అవసరమైన ఈ బడ్జెట్ సమావేశాల్లో రూపొందించాలని అన్నారు. కార్యక్రమంలో బాబుజగ్జీవన్ రావ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల టౌన్ అధ్యక్షులు కందుల రవి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ఆదిరాల ప్రసాద్, కుక్కమూడి మరియదాసు, కే.సాగర్, మంద రాజేష్, కే.నాగరాజు, ఐ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## మన టిడిపి యాప్ ద్వారా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఘన సన్మానం



**వినుకొండ మేజర్ న్యూస్:** మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు విస్తృత స్థాయిలో షేర్ చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన తెలుగుదేశం పార్టీ అభిమానులకు ప్రశంసా పత్రాలను ఎంఎల్ఏ జి.వి ఆంజనేయులు అందజేశారు. ఆదివారం వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయములో మన టిడిపి యాప్ ద్వారా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, పార్టీ శ్రేణులకు అభినందనలు తెలియజేసి వారికి ప్రశంస పత్రాన్ని అందజేసి జీవి ఆంజనేయులు , మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు ల చేతుల మీదుగా సన్మానించిన అనంతరం, వారు మాట్లాడుతూ, లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర మొదలుకొని గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అద్భుత విజయం సాధించే వరకు అనేక రకాలుగా పార్టీకి సేవలందించి పార్టీకి అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మన టిడిపి యాప్ ద్వారా వాస్తవాలను ప్రజలకు చేరవేయటంలో అత్యుత్తమ పెర్ఫార్మన్స్ సాధించినటువంటి అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పార్టీకి అండగా నిలిచిన మీలాంటి కార్యకర్తలకు ఇచ్చిన తీర్చుకోలేనిదని నాటి ప్రభుత్వం అన్ని విధాలుగా మన టిడిపి పార్టీని కట్టడి చేయాలని చూసిన చివరికి కేసులు పెట్టిన లెక్కచేయకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన పార్టీ కార్యకర్తలకు అందరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే మన టిడిపి యాప్ ను మరింతగా ప్రజలకు చేరు చేయాలని మీ కృషిని ఇలాగే కొనసాగిస్తూ ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి తనను ఓడించారని కక్షతో రాష్ట్ర ఇమేజ్ ని దెబ్బతీయటానికి జగన్ చేస్తున్న అబద్దపు ప్రచారాలను టిడిపి శ్రేణులు తిప్పికొట్టాలని , ప్రజలకు వాస్తవాలు తెలియజేయడంలో పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి ఎలాంటి కష్టం వచ్చినా ఏ సమయంలో అయినా స్పందించటానికి సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పఠాన్ అయూబ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రరావు, పీవీ సురేష్ బాబు. రాపర్ల జగ్గారావు, వెలిశెట్టి రంగయ్య, మొగిలి వెంకట్రావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వినుకొండలో మెగా లోక్ అదాలత్.. భారీగా కేసులు పరిష్కారం



**వినుకొండ మేజర్ న్యూస్:** మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎమ్ మహతి జాతీయ మెగా లోక్ అదాలత్ ను వినుకొండ కోర్టు నందు నిర్వహించినారు. లోక్ అదాలత్ లో రాజీ పడిన బ్యాంకు కేసులు, ప్రామిసరీ నోట్ , చెక్ బౌన్స్ , మనోవర్తి, బార్య భర్త తగాదాలు, గృహ హింస, విడాకులు, తగాదాలు, ప్రైవేట్ కంప్లైంట్స్, ప్రి లిటిగేషన్ కేసులు,పెట్టి కేసులు,మరియు ఇతర కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేయడం జరిగింది. జడ్జి గారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు, చట్టాల గురించీ అవగాహన కలిగి వుండాలి అని, చిన్న చిన్న తగాదాలకు పోలీస్ స్టేషన్ లా చుట్టూ,కోర్టుల చుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దు అని, రాజీ మార్గమే రాజ మార్గం అని తెలిపారు.సమస్యలను సమరస్యముగా రాజీ పద్దతులలో పరిష్కరించుకోవాలి అని,వివాదాలకు దూరంగా ఉండాలి అని, చట్టల పట్లా అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేసినారు.మొత్తం సుమారు 199 రాజీ పడిన సివిల్,క్రిమినల్, పి ల్ సీ, చెక్ బౌన్స్, మెయిన్టేనేన్స్, బ్యాంక్ కేసులను, ఎస్ టి సి కేసులు మెగా లోక్ అదాలత్ నందు పరిష్కరించి 95,64,561/ రూపాయలను కక్షి దారులకు ఇప్పించడం జరిగిందీ, అని న్యాయమూర్తీ ఎమ్ మహతి తెలియచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎస్ ఎం వి నాయుడు, లోక్ అదాలత్ మెంబర్ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్,సీనియర్ జూనియర్ న్యాయావాదులు ,పోలీసులు, కోర్టు సిబ్బంది,లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొని కార్యక్రమం నిర్వించారు.

# ప్రమాదపాంచుల్లో చట్టాలు, రాపులు





**బొల్లాపల్లి మేజర్ న్యూస్:** మండలం లోని వెల్లటూరు గ్రామ చివర ప్రవహిస్తున్నటువంటి కాలువను రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి తూము విరిగిపోయి కాలవ లో పడటంతో ప్రమాదాలకి నిలయంగా మారింది. గత నాలుగు ఐదు రోజుల నుంచి ఆ తూము లేకపోవడంతో నోరులేని మూగ జీవాలు అక్కడికి వెళ్లి నీళ్లలో పడిపోయి చనిపోతున్నాయని పసుకాపరులు, మేకల కాపరులు వాపోతున్నారు. ఆ తూములను కట్టించి, పశువులను మూగజీవాలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా నేలకు సమాంతరంగా ఉండటంతో నిమర్జనానికి వెళ్ళిన ప్రజలు తెలియక దాంట్లో పడతారేమోనని భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న కాలువ మీద లస్కర్లకు తెలియదా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు .దయవుంచి వాటిని పునర్నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# గణనాధునికి ప్రత్యేక పూజలు జరిపిన ఎమ్మెల్యే





ఈపూరు మేజర్ న్యూస్:-వినాయక చవితి సందర్భంగా మండలంలోని కొండముట్ల గ్రామంలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన గణపతి విగ్రహ నిమజ్జన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కోలాటం ప్రజలందరినీ ఆకట్టుకుంది. వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ కమిటీ వారు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను వారం రోజులుగా మండలంలోని వాడవాడల ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ప్రజలందరి విఘ్నాలు తొలగి పాడిపంటలు అభివృద్ధి చెందాలని ఘననాధుని వేడుకున్నానన్నారు. కోలాటం వేసిన చిన్నారులు నాయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, ముంద్రు రామకృష్ణ, బైలడుగు రామయ్య, యలవర్తి వీరాంజనేయులు, గడుపూడి వేణు, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారి వంకాయల లక్ష్మి శృతిని ఆశీర్వదించిన ఆర్యవైశ్యులు

**మాచవరం ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మాచవరం మేజర్ గ్రామపంచాయతీలోని వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, లక్ష్మీ గోవర్ధని దంపతుల కుమార్తె వంకాయల లక్ష్మి శృతి పుష్పాలంకరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కీర్తిశేషులు వంకాయల లక్ష్మీనారాయణ మనమరాలు వంకాయల లక్ష్మీ శ్రుతి నీ ఆర్యవైశ్యులు ఆశీర్వదించారు. స్థానిక ఆర్యవైశ్యుల తో పాటు, బంధుమిత్రులు లక్ష్మీ శ్రుతిని ఆశీర్వదించారు.



# తురకపాలెంలో నూతన మసీదు ప్రారంభం





- **సుమారు ఒక కోటి రూపాయలతో మసీదు నిర్మాణం.**
- **తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ మసీదుల పెద్దలచే ప్రారంభం**
- **నూతన మసీదులో ప్రత్యేక ప్రార్థనలు.**

**మాచవరం ,మేజర్ న్యూస్** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని గ్రామం మొత్తం ముస్లిమ్స్ మాత్రమే ఉన్న తురకపాలెం గ్రామంలో సుమారు కోటి రూపాయల దాతలు, స్థానికులతో పెద్ద మసీదు నిర్మాణం చేపట్టి, ఆదివారం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల మసీదు పెద్దలచే ప్రారంభించడం జరిగింది. తురకపాలెం గ్రామంలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన నూతన మసీద్ ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆ మసీదులో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు .ఈ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో ముస్లిం సోదరులు మహిళలు పాల్గొన్నారు . ప్రముఖ ముస్లిం పెద్దలు, మసీదులో పనిచేసే పెద్దలు, స్థానిక ముస్లిం అందరూ పాల్గొని నూతన మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక పండగ వాతావరణం తురకపాలెం లో వేలాది సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు చూ పార్లా లకు ఆకట్టుకుంది. మసీదును విద్యుత్ అలంకరణతో అలంకరించారు. గ్రామం మొత్తం ముస్లిమ్స్ కావటంతో అందరూ కలిసి నూతన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు.

## వినాయకునికి జీవి మక్కెనలు ప్రత్యేక పూజలు



**వినుకొండ మేజర్ న్యూస్** :పట్టణం లోని కొండమెట్ల వద్ద స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం, వినాయక చవితి పండగ సందర్భముగా గణేష్ ఉత్సవాలుం తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఆలయంలో ఉదయం స్వామివారికి 11 రకాల అభిషేకాలు సహస్రనా మార్చన గణపతి నవగ్రహ సమేత ఆంజనేయస్వామి మొదలగు హెూ మములు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పాల్గొని ప్రత్యేక పూజలు హెూమమునందు పూర్ణాహుతి లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో వినుకొండ కొండ అభివృద్ధి మెట్ల అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. కమిటీ వారు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు . కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గుమ్మడి సదాశివరావు పేరూరి శ్రీనివాసరావు బ్యాంకు నాగేశ్వరరావు పువ్వాడ సుబ్రహ్మణ్యం అరవింద్ అడ్డగిరి తారక్ ఎంపీ నరసింహారావు కాసాని వెంకట సుబ్బారావు సన్ శెట్టి వెంకట సుబ్బారావు కాకుమాను కోటేశ్వరరావు కార్యక్రమాల అనంతరం లడ్డూ వేలంపాట, వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు: ఎమ్మార్వో జియావుల్ హక్



**మాచర్ల మేజర్ న్యూస్:** మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు ప్రభుత్వ సెలవు దినం కనుక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తూ ప్రభుత్వం నుండి ఆదేశాలు అందినట్టు తహసిల్దార్ ఎండి జియావుల్ హక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ జియావుల్ హక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలతో సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనాలు



**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు ప్రాంతాలలో వినాయకుని విగ్రహ నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. ఆయా ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు లు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన భారీ అనువాద కార్యక్రమాలను ప్రారంభించి నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్నారు.



## గుర్రం నరసింహారావుకు అభినందనలు



**బొల్లాపల్లి మేజర్ న్యూస్:** మన టీడీపీ యాప్ ద్వారా అత్యుత్తమ సేవలందించి పాయింట్లు సాధించి నందుకు లోకేష్ పంపించిన ప్రశాంసా పత్రాన్ని ఎమ్మెల్యే జీ వీ ఆంజనేయులు , మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు ల చేతుల మీదుగా అందుకుంటున్న బొల్లాపల్లి మండలం పేర్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం నరసింహారావు కు పలువురు అభినందనలు తెలిపారు.

## మక్కెన దంపతులు ప్రత్యేక పూజలు



**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణం లోని కొత్తపేట ఎస్బిఐ బ్యాంక్ బజారు నందు వినాయక చవితి సంధర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రక్తదానం.. ప్రాణ దానంతో సమానం..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రక్తదానం.. ప్రాణ దానంతో సమానమని ఒక్క యూనిట్ రక్తదానం – ఒక మనిషి నిండు ప్రాణంతో సమానమన్నారు. నేడు ఉదయం కీ,శే డాక్టర్ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతిని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు ఘన నివాళి అర్పించే కార్యక్రమం, రాజాగారి కోటలో డాక్టర్ కోడెల హాస్పిటల్ నందు మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోడెల అభిమానులు ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అభిమానులు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## వరద బాధితుల సహాయార్థం మేము సైతం అంటున్న నరసరావుపేట వైసీపీ శ్రేణులు..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** విజయవాడ వరదలలో సర్వం కోల్పోయిన పేదవారికి సహాయం అందించేందుకు నరసరావుపేట వైఎస్ఆర్సిపి శ్రేణులు మేము సైతం అంటూ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో పాటు చేయి కలపడానికి ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా ఐదో వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కందుల ఎజ్రా వరద బాధితుల సహాయం కోసం మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి కి దుప్పట్లు, చీరలు అందజేశారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి కార్యకర్త వరద బాధితుల సహాయానికి ముందుకు రావాలని వారందరి కష్టాల్లో పాలు పంచుకోవాలని ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తమ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# గోగులపాడులో ఘనంగా పోలేరమ్మ తల్లి కొలుపులు..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మహిమాన్విత కలిగిన పోలేరమ్మ తల్లిగ్రామ దేవత ఊరిలోకి వచ్చే అరిష్టాలను, అంటువ్యాధులను, దుష్టశక్తులను పొలిమేరలోనే అడ్డుకుని, దూరంగా తరిమేసి తన పిల్లలను కాపాడుకోవాలన్నది ఆ తల్లి ఆకాంక్ష. ప్రజలందరి రక్షణ కోసమే గ్రామదేవతగా అమ్మ పొలిమేరలో కాపలాకు కూర్చుంది. అందరిని కాపాడుతున్న ఆ దివ్యశక్తి స్వరూపిణిని గ్రామస్తులందరూ గ్రామదేవతగా కొలుస్తారు. దివ్యశక్తి స్వరూపిణి అయిన అమ్మకు యొక్క ప్రతిబింబాలే మన గ్రామ దేవతలనిఅరవింద బాబు,టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్.. తొలుత 18 కుంకుమ బళ్ళు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే ప్రారంభించారు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, నల్లపాటి రామచంద్ర ప్రసాద్.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన యువనేత శివరామ్..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావు పేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు గాడిపర్తి రామాంజనేయులు అనారోగ్య కారణంగా బాధపడుతున్నారని తెలుసుకున్న నివాసానికి వెళ్లి పరామర్శించి వచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్.

**నూతన వధూవరులను ఆశీర్వదించిన యువనేత శివరామ్.:** నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామం లో నూతన వధూవరులు కందిమళ్ళ శ్రీనివాసరావు, శివానిలను ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ వేడుకలకు వెళ్లి ఆశీర్వదించారు.





## వినాయకుని ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలం బుచ్చి పాపన్నపాలెం వినాయక నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో ఆదివారం మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వినాయక ఊరేగింపు వాహనాన్ని నడిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రొంపిచర్ల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కురుగుంట్ల శ్రీనివాస్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవి, బత్తుల రామకృష్ణ, దీరం భాస్కర్ రెడ్డి, బుచ్చిపాపన్న పాలెం గ్రామ నాయకులు, వినాయక విగ్రహ కమిటీ సభ్యులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

# బిసి కులస్తులపై టిడిపి దాడులను వెంటనే ఆపాలి..

## మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం యలమంద గ్రామంలో టిడిపి వర్గీయులు చేసిన దాడిలో గాయపడిన బీసీ కులస్తుడు నూతలపాటి సుబ్బారావును స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యలమంద గ్రామంలో బీసీ కులస్తులపై జరుగుతున్న దాడులు అమానుషం అని ,కేవలం గత ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీకి ఓటేశాడనే ఒకే ఒక కారణంతో నూతలపాటి సుబ్బారావు అనే బిసి కులస్తుడిని దినేష్, మౌలాలి అనే ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేసి రాడ్లు కర్రలతో శరీరమంతా దారుణంగా కొట్టారని ఆరోపించారు. ఊరు వదిలిపెట్టి బతుకుతున్నప్పటికీ వాళ్ళని పట్టుకొచ్చి కొట్టడం దారుణమైన విషయమని , నూతలపాటి సుబ్బారావు అనే వ్యక్తి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చి పోలీసులను తీసుకొని వెళ్ళినప్పుడు పోలీసుల సమక్షంలోనే తిరిగి సుబ్బారావు అనే వ్యక్తిని టిడిపి వర్గీయులు దారుణంగా కొట్టారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకబోగా, హత్య రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారని, అంతేకాకుండా ఈ బాధిత వ్యక్తి తమ్ముడు శ్రీకాంత్ అనే వ్యక్తి ఇంటిపై కూడా దాడి చేశారని ,ఇతను కేవలం వాలంటీర్ గా ఉండటమే అని, భవిష్యత్తులో ఇటువంటి గొడవలు జరగకుండా పల్నాడు జిల్లా ఎస్పీ చూడాలని, ఎలమంద గ్రామంలో ఊరు వదిలిపెట్టి వెళ్లిపోయిన సుమారు 30 కుటుంబాలను ఎస్పీ కలగజేసుకొని వారందరినీ ఊరిలోనికి తీసుకొని రావాలని కోరారు. జిల్లాలో శాంతి కమిటీని ఏర్పాటు చేసి గ్రామంలో గొడవలు జరగకుండా నివారించాలని ఎస్పీ ని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఈ నూతలపాటి సుబ్బారావు అనే వ్యక్తి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గణనాధుని ప్రత్యేక పూజలో పాల్గొన్న యరపతినేని నిఖిల్





**దాచేపల్లి మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా నారాయణపురంలోని 20 వ వార్డు నందు ఏర్పాటు చేసిన గణనాధుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో గురజాల నియోజక వర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు యరపతినేని నిఖిల్ ఆదివారం హాజరై ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , వినాయకుని దయతో గురజాల నియోజకవర్గం అంతా పాడి పంటలతో , సుఖ సంతోషాలతో ఉండాలని , వినాయక చవితి పండుగను పది రోజులుగా మండలంలోని వాడవాడల ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు . అనంతరం 20వ వార్డు కౌన్సిలర్ ముస్యం శ్రీనివాసరావు దుశ్యాలవతో ఘనంగా సత్కరించడం జరిగింది .ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి , వేముల తిరుమల కుమార్ , నర్రా పుల్లయ్య , నెల్లూరి రామకోటయ్య , సొసైటీ నారాయణ , డాక్టర్ కర్నాటి వరలక్ష్మి , తంగేళ్ల శ్రీనివాసరావు , తోట వెంకటేశ్వర్లు ,పగడాల భాస్కరరావు , మామిడి చంద్రశేఖర రావు , మునగా నిమ్మయ్య , వేముల వినోద్ రెడ్డి , నాయబ్ అబ్దుల్లా పాల్గొన్నారు.

# శ్రీ భద్రావతి సమేత భవనా ఋషి దేవాలయంలో ప్రత్యేక పూజలు





**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని దక్షిణం బజార్లో గల శ్రీ భద్రావతి సమేత భవనా ఋషి స్వామి వారి దేవస్థానం నందు తృతీయ వినాయక చవితి మహోత్సవంలో భాగంగా తొమ్మిదవ రోజు మహిళలతో గ్రామ దేవతలకు పాల పొంగళ్ళు కార్యక్రమం విజయవంతం చేయడమైనది .దీనిలో భాగంగా వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .అనంతరం మార్కండేయ యువజన సంఘం వారు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఆలయ పెద్దలచే బహుమతులు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో సంఘ పెద్దలు అనుముల నాగ ప్రసాద్ , తుమ్మ కోటేశ్వరావు , పంచుమర్తి శ్రీధర్ చేపూరి వెంకట రంగారావు , మార్కండేయ యువజన సంఘం వారు పాల్గొన్నారు వారికి అభినందనలు తెలిపారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు

## జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**గుంటూరు, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం గుంటూరు బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద "అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్, వెంకటేశ్వర స్వామి గుడి వాకర్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల వాహనాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వరద వలన విజయవాడ వాసులు అనేక కష్టాలు పాలయ్యారని, వీరికి ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి తమ దాతృత్వం ను చాటుకుంటున్నారని,ఇదే స్ఫూర్తిగా అనేక మంది ముందుకు వచ్చి సేవాస్ఫూర్తిని చాటాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

**ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మబంధువు చంద్రబాబు**

భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వనిప్రోత్సాహకం, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఆదివారం రెవెన్యూ కళ్యాణ మండపం నందు "ఆంధ్ర రాష్ట్ర రజక ఉద్యోగుల సంఘం ఆత్మీయ సమావేశం" జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ..... ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్ర రాజధానిగా అమరావతిని ప్రకటించిన సీఎం చంద్రబాబు హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లిన సచివాలయ ఉద్యోగుల కోసం అనేక సదుపాయాలు కల్పించారని, సచివాలయ, శాఖాధిపతుల కార్యాలయాల ఉద్యోగులు వారాంతంలో హైదరాబాద్ వెళ్లి వచ్చేందుకు వీలుగా వారానికి 5 రోజుల పని విధానాన్ని కల్పించారని,హెచ్ఆర్ఏను 16 శాతం నుంచి 24 శాతానికి పెంచారని,ఎన్నికల సమయంలో సీపీయస్ ను రద్దు చేస్తానని ప్రకటించి,రద్దు చేసి ఏపీ ఉద్యోగుల ఆత్మబంధువు గా చంద్రబాబు నాయుడు చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఈ సందర్భంగా అతి తక్కువ సమయంలోనే ఎన్నికల్లో పోటీచేసి భారీ మెజారిటీతో గెలిచిన గళ్ళా మాధవిని ఆంధ్ర రాష్ట్ర రజక ఉద్యోగుల సంఘం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు తదితరులు పాల్గొన్నారు

**పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదివారం పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత నందివెలుగు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆఫీస్ , కుందుల రోడ్డు నందు ఫోటో స్టూడియో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి వ్యాపారం వృద్ధి చెందాలని,అలాగే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని యాజమాన్యం ను కోరారు.

# ఎన్ఈసి లో ఎన్ఐటీటీఆర్ వారిచే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం..




**నరసరావుపేట, మేజర్ న్యూస్:** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎం. బీ. ఏ., విభాగం ఆధ్వర్యంలో ఎన్ఐటీటీఆర్ –చాందిగడ్ అధ్యాపక బృందం పర్యవేక్షణలో వారం రోజులపాటు ప్రాజెక్ట్ వర్క్ – ప్రణాళిక, అమలు మూల్యాంకనం అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఎం బీ.ఏ. డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్. పి. పట్టాభిరామ్ ఆదివారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్.ఐ.టి.టి.ఆర్ చండిఘర్ ప్రొఫెసర్ డాక్టర్. ఎస్. కె. గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు వర్క్ ఎంపికలో ఉపయోగించవలసిన మెలకువలు, ఉపయోగించవలసిన పరికరాలను, విశ్లేషించేందుకు ఉపయోగించవలసిన శాస్త్రీయమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించి అధ్యాపక బృందానికి వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వర్క్ – ప్రణాళిక, అమలు మూల్యాంకనం అనే అంశంపై అధ్యాపకులకు ఇచ్చిన శిక్షణ, విద్యార్థుల ప్రాజెక్ట్ వర్క్ లో ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మణా మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. సునీల్ ఎన్ ఐ టి టి ఆర్ చండీగర్ అధ్యాపక బృందాన్ని కార్యక్రమం నిర్వాహకులను అభినందించారు.

# పెదకూరపాడు లో వైభవంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

## మిట్ట గణపతికి జన హారతి





**పెదకూరపాడు మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్రం పెద్దకూరపాడు మెట్ట సెంటర్లో ఏర్పాటు చేసిన గణనాధుడు నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకొని ఆదివారం రాత్రి నిమజ్జనానికి కృష్ణమ్మ చెంతకు శోభాయాత్రగా బయలుదేరాడు. శోభాయాత్రలో డప్పుల చప్పుడు డిజె శబ్దాల మధ్య చిన్నారులు యువకులు, నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. జయ జయ ద్వానాల మధ్య గ్రామ వీధులు వినాయక నిమజ్జన శోభాయాత్రతో పులకించిపోయాయి. గణేశాయ.. గణపతి పప్పా మోరియా...మంగళ మూర్తి మోరియా... జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ భక్తి పరవశంతో భక్తులు గణనాధునికి ఘనమైన వీడ్కోలు పలికారు. పెదకూరపాడు గ్రామ వాసులతోపాటు సమీపం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పిల్లలు పెద్దలు యువకులు సాంప్రదాయ దుస్తులు తలకు కాషాయ దుస్తులు ధరించి నృత్యాలతో నిమజ్జన శోభ యాత్రలో కనిపించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ మిట్ట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడికి నిర్వహించిన పూజలు ఫలించి ఆ గణనాధుడి ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలన్నారు. గ్రామ పెద్దలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, వడ్లమూడి కిషోర్, గల్లా బాబు, ఏటుకూరి రత్నం, గుడిపూడి చినరాజు, అంద్ర ప్రసాద్, ఏటుకూరి బ్రహ్మయ్య, కృష్ణంనేని చిన్న, పమిడాల వెంకటరావులు, గళ్ళ శివ, గుండపనేని భాష టెంకాయలు కొట్టి శోభాయాత్ర ప్రారంభించారు.

## గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న లేళ్ల, అంబటి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరంలోని 52వ డివిజన్ అరండల్ పేట నందు నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఆలా సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 40వ గణపతి మహోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేస్తున్న శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సెంట్రల్ ఆఫీస్ కోఆర్డినేటర్ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగు నాగార్జున, జిల్లా పార్టీ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు, నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు.. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కమిటీ సభ్యులు భక్తులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు...

## ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు విశ్వనాథ సత్యనారాయణ పురస్కారం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజస్వామి కళావేదికపై అజో-విభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంగీత, నృత్య, నాటక, సాహిత్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు కవిసామ్రాట్ విశ్వనాథ్ సత్యనారాయణ జాతీయ సాహితీ పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. సభకు ప్రముఖ నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా అజో-విభో కందాళం ఫౌండేషన్ ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ అద్దంకి శ్రీనివాస్, డాక్టర్ వి. నాగరాజలక్ష్మి, సంస్కృతి వ్యవస్థాపకులు సరాజు బాలచంద్రరావు, ప్రముఖ నాటక, సినీ రచయిత, నటుడు వై.యస్. కృష్ణేశ్వరరావు, సాహితీవేత్త మెదుగుల రవికృష్ణ తదితరులు పాల్గొని ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు విశ్వనాథ సత్యనారాయణ సాహితీ పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

## లాలుపురం లో సందడిగా నిమజ్జనోత్సవాలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలు పురం గ్రామంలో ఆదివారం గణపతి నిమజ్జనోత్సవాలు సందడి గా జరిగింది. కనకతప్పట్లు, డీజే ల సందడి మధ్య గణనాథున్ని ఊరేగించారు. పాటిమీద మూడు ప్రాంతాలకు చెందిన వినాయక ప్రతిమల నిమజ్జనాలను కొనసాగించారు. బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ భక్తులు ఉత్సాహంతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వాటర్ ట్యాంక్ దగ్గర భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. యువకులు ఉత్సాహంగా చిందులు వేశారు. మహిళలు మేము సైతం అంటూ వేడుకల్లో పాల్గొన్నారు. రెండవ బజారులో జరిగిన లడ్డు వేలంలో గోళకారం శ్రీనివాసరావు స్వామివారి ప్రసాదాన్ని రూ. 25 వేలకు దక్కించుకున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు..



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జీవితంలో ప్రతి విద్యార్థి కూడా విలువలతో కూడిన విజయం సాధించడం ముఖ్యమని కర్ణాటక - టుంకూర్‌లోని సీవోపీపీఆర్ఆర్‌ఓడీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్‌జీ చంద్రశేఖర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రఖ్యాత ఇంజనీరు, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక %-% టుంకూర్‌లోని సీవోపీపీఆర్ఆర్‌ఓడీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్‌జీ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్, అభివృద్ధి మొత్తం యువత మీదే ఆధారపడి ఉందన్నారు. యువత తమ ఆలోచనలకు పదును పెట్టి సరికొత్త ఆవిష్కరణలకు పూనుకోవాలన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో ప్రయోగాలు చేయడం వలన సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజినీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం, తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్.... ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే ఎక్కువగా ఉంటుందన్నారు.

**కొత్త ఆవిష్కరణలతో ముందుకు రండి : కర్ణాటకలోని టుంకూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్లు**

విద్యార్థులందరూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు రావాలని కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కర్ణాటకలోని టుంకూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికొచ్చే ఆలోచనలలో ఒక్కటైనా ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. విద్యార్థులందరూ వారి ఆలోచనలను స్టార్టప్స్‌గానో, కంపెనీలతో అసోసియేట్ అవ్వడమో చేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు చేసే ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఎప్పటికీ ఉంటుందన్నారు. భారతీయ ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచ దేశాలను శాసించే సదావకాశం మన ముంగిట ఉంటుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ ముందుగా సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించాలన్నారు. ఆ తర్వాత సమస్యను ఏ విధంగా పరిష్కరించగలమో ఆలోచించాలన్నారు. విద్యార్థులందరూ నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టెక్నాలజీలను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ప్రపంచం ఇంత వేగంగా ముందుకెళ్తుందంటే దానికి కారణం ఇంజినీర్లేనని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యలాగా రోజుకు 16 గంటలు కష్టపడాలన్నారు. ప్రస్తుతం దేశానికి మిలియన్ల మంది ఇంజనీర్ల అవసరం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సరికొత్త టెక్నాలజీలను వినియోగించాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఇంజినీరింగ్ విద్యార్థులంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని సరికొత్త టెక్నాలజీలను ఆవిష్కరించాలన్నారు. అప్పుడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య కన్న కలలు, ఆశయాలు సాకారమవుతాయన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త కోర్సులు నేర్చుకుంటూ ఉండాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ ఇరిగేషన్ బ్లాక్ సిస్టమ్ అనే నూతన విధానాలను తీసుకువచ్చి వృథామైన నీటిని నిల్వచేసి తిరిగి ఉపయోగించే విధంగా విశ్వేశ్వరయ్య కృషి చేసారని కొనియాడారు. విశ్వేశ్వరయ్య సివిల్ ఇంజనీరుగా, ఆర్థికవేత్తగా, నీటి యాజమాన్య నిపుణుడిగా, డ్యాముల నిర్మాతగా, స్టేట్స్‌మన్‌గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దేశాభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. ఆటోమేటిక్ స్లూయిజ్ గేట్లను కనుగొన్నది ఆయనేనని, ఆ గేట్లు ఇరిగేషన్ వ్యవస్థలో పెను విప్లవంగా నిలిచాయన్నారు. ఇప్పటికీ ఇదే పరిజ్ఞానాన్ని జలాశయాల నిర్మాణంలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన తన ఆలోచనలతో దేశానికి ఎంతో సేవ చేశారని, నీటి పారుదల వ్యవస్థలో దేశానికి తిరుగులేని పరిజ్ఞానాన్ని అందించారని పేర్కొన్నారు. ఈయన జన్మదినాన్ని మనదేశంతో పాటు శ్రీలంక, టాంజానియా దేశాలు కూడా ఈరోజును ఇంజనీర్స్ డేగా జరుపుకుంటారని తెలియజేసారు. ఇంజనీర్స్‌డేను పురస్కరించుకుని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు అతిథులను ఆకట్టుకుంది. అత్యుత్తమంగా రూపొందించిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. పరిశోధన పత్రాలు సమర్పించిన అధ్యాపకులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసిపి అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసింది

### పురపాలక శాఖ మంత్రి పి నారాయణ

### యర్రబాలెంలో ల్యాండ్ పూలింగ్ కు 10.37 ఎకరాల భూముల స్వీకరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** వైసిపి అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసిందని పురపాలక శాఖ మంత్రి పి నారాయణ అన్నారు. ఆదివారం రాత్రి మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో 10 మంది రైతులు నుండి 10.37 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కు నేరుగా రైతుల ఇళ్లకు వెళ్లిన మంత్రి నారాయణ చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గతంలో పూలింగ్ కు ఇవ్వని వారు ఇప్పుడు ఇస్తే రైతులు కోరుకున్న చోట ప్లాట్లు ఇస్తామని తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంలో వర్షం వలన ముళ్ల చెట్ల తొలగింపు పనులు నిలిచిపోయాయని మంగళవారం నుండి పనులు పున:ప్రారంభం అవుతాయని నారాయణ తెలిపారు. అమరావతి క్యాపిటల్ సిటీ 29 గ్రామాలలో 217 చ.కిలోమీటర్ల పరిధి లో అధునాతన రాజధాని నిర్మాణం చేపట్టేందుకు ముందుకు వెళ్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ కు రుణం ఇవ్వవద్దని లేఖలు రాశారని నారాయణ అన్నారు. స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చే రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 29 గ్రామాలలో సీఆర్డీఏ పరిధిలో 217 చ. కిలో మీటర 58000 వేల ఎకరాలకు గాను , 34 వేల ఎకరాల భూములను రైతులు పులింగ్ కు ఇచ్చారు. మిగిలినవి ప్రభుత్వ భూములుకాగా, అక్కడక్కడ అయా గ్రామాలలో సుమారుగా 10 ఎకరాలు పూలింగ్ కు ఇవ్వలేదు. వాటిని కూడా రైతుల వద్ద నుండి స్వచ్ఛందంగా భూములను పూలింగ్ కు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆకుల జయసత్య టిడిపి నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, మల్లవరపు వెంకట్రావు, నాయుడు జాక్సన్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో 13వ గణపతి మహోత్సవములు

**గుంటూరు,మేజర్ న్యూస్ :** గుంటూరు అమరావతి రోడ్డులోని హనుమాన్ నగర్ లో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. సుమారు వెయ్యి మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారని, ఇందుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, గత 13 సంవత్సరముల నుండి వినాయక చవితి మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగిస్తున్నామని, కుల మతాలకతీతంగా ఈ సంవత్సరం కూడా అందరి సహకారంతో దిగ్విజయంగా అన్నదాన కార్యక్రమాలు జరిగాయని, 16వ తారీకు నిమజ్జనం కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని శ్రీకృష్ణ యూత్ కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యూత్ కమిటీ యంపరాల శ్రీనివాస్, బొంత శంకర్, యంపరాల గోపీనాథ్, మువ్వా అనిల్ కుమార్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.